


# సత్యవాక్కు

# THE WORD OF TRUTH

క్రైస్తవ మాసపత్రిక

SEPTEMBER 2005

# సత్యవాణి - క్రీస్తు సంఘము

# నిర్వహించు గొప్ప బైబిల్ లెక్చర్‌షిప్

**2005 సెప్టెంబరు 15,16, 17 తేదీలలో**

స్థలం : అంబేద్కర్ భవన్, పాతబస్టాండు దగ్గర (జిల్లా కోర్టు కాంప్లెక్సుకు ఎదురుగా), కాకినాడ - 1.

సమయం : 10.00 a.m., 2.00 p.m. & 6.00 p.m.

ప్రసంగీకులు : Bro. Ken Yearwood, USA.
Bro. Jack Thibodaux, USA.
Bro. Paul Jones, USA.
Bro. Chad Haviland, USA.
Bro. Joshua Gootam &
Bro. Ricky Gootam.

మరియు గొప్ప అనుభవజ్ఞులైన దైవసేవకులు దేవుని వర్తమానము నందించుదురు. ఈ కూటములకు అందరు ఆహ్వానితులే. ఈ కూటములకు మిమ్మును ప్రేమ పూర్వకముగా ఆహ్వానించుచున్నాము. మీ కుటుంబ సమేతముగా వచ్చి ఆత్మీయ మేలులు పొందండి. దేవుని వాక్యములోని గొప్ప సత్యములను తెలిసికొనండి.

సత్యవాణి టి.వి. కార్యక్రమములను ప్రతి శనివారం 'తేజ' లోను, ప్రతి మంగళవారం 'మా' టి.వి.లోను ఉదయం 6:30 గంటలకు తప్పక చూడండి.

వందనములతో

**SATYA VANI**
P.O. BOX. 80
KAKINADA - 533 001.

బ్రదర్. జాషువా గూటం
ఫోన్ : 0884 - 2363722
2363697

# సత్యవాక్కు

## THE WORD OF TRUTH

P.O.Box-80, Kakinada, A.P. 533 001

Ph : 0884 - 2363722

Editor :

**Joshua Gootam**

*Pleading for Restoration of First Century Christianity*

సంపుటి 26 సెప్టెంబర్ 2005 సంచిక 2

# మతాధికారము

(Authority in Religion)

ప్రపంచములో జరుగు ప్రతిక్రియకు ఒక చట్టమున్నది. ఒక కాంట్రాక్టరు బిల్డింగును కట్టుచున్న యెడల అతనికీయ బడిన ప్లాను ప్రకారము దానినతడు నిర్మించవలెను. లాయరొకడు ఒక కేసును వాదించుచున్న యెడల అతడు చట్ట ప్రకారము వాదించవలెను. క్రీడాకారులు ఏద్దైనా ఆటను ఆడుచున్న యెడల వారు రూల్ ప్రకారము ఆడవలెను. నిజానికి మనము చేయు ప్రతి సంగతి కూడా ఏదో ఒక చట్టప్రకారము జరుగుచునే యున్నది. అట్టి క్రమబద్ధమయిన చట్టప్రకారము మనము జీవించలేని యెడల ఈ భూమిపై మన జీవితము దుర్లభమగును. చట్టబద్ధమైన జీవితాన్ని మానవులు జీవించలేని యెడల సమస్త పరిశ్రమలు, వాణిజ్యము, దేశ దేశాల మధ్య జరిగిన ఒప్పందములు, వినోదములు, కోర్టులు, ఆఫీసులు, బడులు మొదలగున వన్ని యును మూసివేయబడును. మానవులు

చట్ట సంబంధమైన అధికారమునకు లోబడునప్పుడు భూమిపై గందరగోళము, గలిబిలి తప్ప మరొకటి ఉండదు అని మనందరము ఎరిగిన విషయమే. ఆత్మీయ సంబంధమైన విషయములలో కూడ మానవులు ఈ అధికారమునకు లోబడి నడచుకొనుట బహుప్రాముఖ్య మైనది.

అయితే క్రైస్తవ్యములో మనము ఎవరి అధికారము చొప్పున నడుచుకొన వలెను? ఆత్మీయ విషయములలో అనేకుల అధికారమునకు మనము లోబడిన యెడల గలిబిలి తప్ప మరొక గత్యంతరము మనకు కనపడదు. క్రైస్తవులు చేయు క్రియలన్నియును కూడ ఒక నిశ్చలమైన అధికారము చొప్పున చేయవలెను. ఆత్మీయ విషయములలో కూడ ఏదిమంచిదో, ఏది చెడ్డదో తెలియ జేయు స్థావరము మనకు అవుసరము. 'క్రైస్తవలోకమును' ఈనాడు మనము గమనించిన యెడల అందు అనేక చీలికలు కన్పడుచున్నవి. క్రీస్తులోనే యున్నామని చెప్పుకొను అనేక సంఘము లున్నవి. గాని వారు బోధించు సిద్ధాంత ములలో ఒకదానికొకటి పొసగదు. వారి ఆచారములు వేరు. ఇట్టి చీలికల వలన కలిగేది గందరగోళమే తప్ప మరొకటి కాదు. క్రైస్తవ్యములో యున్న ఈ చీలికలు

చూచి ఇందులో ఏది సరియైనది?
ఆత్మరక్షణ కొరకు నేనెవరి అధికార
నకు లోబడవలెను? అనే తలంపు
మీకును అనేకసార్లు రావచ్చును.

అన్ని విషయములలో వలె ఆత్మీ
విషయములో కూడ మనము సత్యము
బట్టి నడుచుకొనవలెను. నిజాని
లోకమంతయు సత్యాన్నే అన్వేషిం
చున్నది, అసత్యాన్ని ద్వేషించుచున్న
అనేకులు అబద్ధమాడి మనలను మో
గించవచ్చును. అందువలననే మన
సత్యాన్ని తెలిసికొనుట అతి ప్రాము
మైనది. అందుకే యేసు ఇట్లు చె
చున్నారు: "మీరు నా వాక్యమం
నిలిచిన వారైతే నిజముగా నాకు శిష్యు
యుండి సత్యమును గ్రహించెదర
అప్పుడు సత్యము మిమ్మును స్వతం
లునుగా చేయును" (యోహాను 8:3
32). గనుక ఆత్మీయ విషయముల
ఏది సరియైనదో మనము నిర్ణయిం
లంటే సత్యమును ముందు
మెరుగవలెను. దేవుని వాక్యమే సత్య
అని యోహాను 17:17లో యేసు చె
చున్నారు. యోహాను 14:6లో
మార్గమును, సత్యమును, జీవమును
యేసు చెప్పుచున్నారు. గనుక క్రైస్త
ములో ఏది సరియైనదో మన
తెలిసికొనాలంటే ముందు దే

వాక్యమును, యేసుక్రీస్తు బోధలను ఎరుగవలెను.

మనము యేసుక్రీస్తు యొక్క ఆజ్ఞలను బట్టి నడుచుకొనవలెనని దేవుడు కోరుచున్నారు. మన ఆత్మీయ మార్గదర్శిగాయుండు అధికారమును క్రీస్తు ఒక్కడు మాత్రమే కలిగియున్నారు. యేసుక్రీస్తు బోధించు చుండగా ఆనాటి మతగురువులు ఆయన యొద్దకు వచ్చి ఏ అధికారము వలన నీవు ఈ కార్యములు చేయుచున్నావు? అని ప్రశ్నించిరి (మత్తయి 21:23). యేసు బోధించుచున్నప్పుడు జనసమూహములు ఆయన బోధకు ఆశ్చర్యపడుచుండిరి. ఏలయనగా ఆయన వారి శాస్త్రులవలె గాక అధికారముగల వానివలె వారికి బోధించెను (మత్తయి 7:28, 29). యేసుక్రీస్తుకు అధికారమును ఎవరు ఇచ్చెనో అనుదానికి మత్తయి 17:5లో దేవుడు జవాబిచ్చెను. యేసును చూపించును, ఇదిగో ఈయన నా ప్రియ కుమారుడు, ఈయన యందు నేనానందించుచున్నాను, ఈయన మాట వినుడి" యని తండ్రియైన దేవుడు సాక్ష్యమిచ్చెను. మనము యేసుక్రీస్తు మాటలకు లోబడవలెను "ఏలయనగా దేవుడు తాను పంపినవానికి కొలతలేకుండ ఆత్మనను గ్రహించును గనుక ఆయన దేవుని మాటలే పలుకును (యోహాను 3:34). అందువలననే "తండ్రియందు నేనును, నాయందు తండ్రియు ఉన్నామని నీవు నమ్ముటలేదా? నేను మీతో చెప్పుచున్న మాటలు నాయంతట నేనే చెప్పుటలేదు" అని యోహాను 14:10లో యేసు బోధించెను.

యేసు చేసిన బోధలు, సూచక క్రియలు, అద్భుతములు అన్నియును యేసుక్రీస్తు సర్వాధికారియని సాక్ష్యమిచ్చుచున్నవి. యేసుక్రీస్తు చనిపోయి తిరిగి లేచిన తరువాత "పరలోకమందును, భూమి మీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి. తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్ముని యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చును నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి" యని ఆయన తన అపొస్తలుల కాజ్ఞాపించెను (మత్తయి 28:18-20). అందువలన యేసుక్రీస్తు ఆజ్ఞలే మనకు ఆధారము. ఆయన వాక్యమును బట్టియే మన విశ్వాసమును కొనసాగించవలెను. సమస్త జనులకు సువార్తను బోధించి, వారికి బాప్తిస్మమిచ్చి, వారిని శిష్యులనుగా చేయవలెనని యేసు

తన అపొస్తలులను ఆజ్ఞాపించెను. యేసు యొక్క ఆజ్ఞలను సమస్త జనులు అపొస్తలుల ద్వారా వినవలెను.

యేసుయొక్క ఆజ్ఞలను బోధించు అధికారమును ఇప్పుడు పండ్రెండు అపొస్తలుల కీయబడినట్లు మనము గమనించాము. ఆ 12 అపొస్తలులు సత్యమునే బోధించులాగున వారిని సర్వసత్యములో నడిపించుటకు క్రీస్తు వారికి పరిశుద్ధాత్మ వాగ్దానము చేసెను. యేసు వారికి ఇట్లు చెప్పెను: "అయితే ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యము లోనికి నడిపించును. ఆయన తనంతట తానే యేమియు బోధింపక, వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును" (యోహాను 16:13).

యేసుక్రీస్తు పునరుత్థానుడైన తరువాత పెంతెకోస్తు అను పండుగ దినమున ఆ 12 మంది అపొస్తలులు పరిశుద్ధాత్మను పొందిరని మనమెరుగుదుము (అపో.కా. 2:4). పరిశుద్ధాత్ముడు వారికేమయితే బయలు పరచెనో వాటిని అపొస్తలులు ప్రజలకు బోధించిరి. జనులు, వారి బోధలను, మనుష్యుల వాక్యమని యెంచక అది నిజముగా దేవుని వాక్యమని అంగీకరించిరి (1థెస్స 2:13). యేసుక్రీస్తు పరిశుద్ధాత్మ ద్వారా అపొస్తలులకు బయలు పరచగా, క్రీస్తు యొక్క చిత్తమును అపొస్తలులు ప్రజలకు బోధించిరి.

అపొస్తలులు యేసుక్రీస్తు యొక్క చిత్తమును సంపూర్ణముగా బోధించిరి. పరిశుద్ధాత్ముడు వారిని సర్వసత్యము లోనికి నడిపించెను. "దేవుని సంకల్ప మంతయు మీకు తెలుపకుండ నేనేమియు దాచుకొనలేదు" అని అపొస్తలుడైన పౌలు చెప్పుచున్నాడు (అపో.కా. 20:27). అందువలన ఆదిమ క్రైస్తవులు అపొస్తలుల బోధయందు ఎడతెగక యుండిరి (అపో.కా. 2:42). అపొస్తలులు బోధించినది తప్ప దానికి భిన్నమైన దానిని బోధించుటకు ఎవరికిని అధికారము లేదు. "మేము ప్రకటించిన సువార్తగాక మరియొక సువార్తను మేమైనను, పరలోకము నుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించిన యెడల వాడు శాపగ్రస్తుడవును గాక" అని పౌలు గలతీ 1:8లో బోధించెను.

క్రీస్తు సంఘము స్థాపించబడిన మొదటి దినములలో దేవుని వాక్యము అపొస్తలుల ద్వారా బయలుపర్చబడు చుండెను. ఆ వాక్యమును వారు ప్రజలకు బోధించిరి. అంతేకాదు. దేవు చిత్తమును పరిశుద్ధాత్మ ద్వారా వారు క్రొ

నిబంధన రూపమున మనకు వ్రాసి యిచ్చిరి. క్రొత్త నిబంధనలో యేసుక్రీస్తు యొక్క ఆజ్ఞలు మనకు కన్పడును. అపొస్తలులును, మరికొందరు భక్తులును క్రొత్తనిబంధనను వ్రాయుచుండగా దేవుడు వారికి పరిశుద్ధాత్మావేశము ననుగ్రహించెను. "మనుష్య జ్ఞానము నేర్పు మాటలతో గాక ఆత్మ సంబంధమైన సంగతులను ఆత్మ సంబంధమైన సంగతులతో సరిచూచుచు, ఆత్మ నేర్పు మాటలతో వాటిని గూర్చియే మేము బోధించుచున్నాము" అని అపొ. పౌలు సాక్ష్యమిచ్చెను (1 కొరింధి 2:13). "ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛను బట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మవలన ప్రేరేపింప బడినవారై దేవుని మూలముగ పలికిరి" యని అపొ. పేతురు సాక్ష్యమిచ్చెను (2 పేతురు 1:21).

అందువలన మనలను దేవుని యొద్ద కును, పరలోకమునకును నడిపించుటకు బైబిలు గ్రంథము ఒక్కటే సరియైనది. దైవావేశము వలన అది వ్రాయబడెను గనుక అది పరిపూర్ణ మార్గదర్శియై యున్నది. "దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగ సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పుదిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజన కరమై యున్నది" అని 2 తిమో 3:16 చెప్పుచున్నది. ఈ సంగతిని గమనించుడి: మానవుని పరిపూర్ణముగా చేయుటకు ఏమైతే అవుసరమో అదంతయు బైబిలు నందున్నది. లేఖనములే సర్వసంపూర్ణ ములు గనుక, ఆ లేఖనములే మానవుని పరిపూర్ణునిగా చేయును గనుక, ఆత్మీయ విషయములో మానవులు లేఖనములనే అనుసరించవలెను గాని వేరొకని కాదు. లేఖనములు ప్రకారము లేని క్రియ ఏదైనను అది సత్క్రియ కానేరదు. లేఖనములు ప్రకారము కాని బోధ ఏమైనను అది సద్బోధకాదు.

దేవుని చిత్తమంతయు బైబిలు నందు, మరి ముఖ్యముగా క్రొత్త నిబంధన యందున్నది గనుక మనము లేఖనము లను అనుసరించి నడుచుకొనవలెను. వాటికి మనము కలుపుట గాని, తీసివేయుట గాని చేయరాదు (ప్రకట. 22:18, 19). బైబిలు నందు వ్రాయ బడిన క్రీస్తు బోధను తప్ప వేరొకదానిని బోధించుటకు మానవునికి గాని, దేవ దూతకు గాని అధికారము లేదు. దేవుని అధికారము అంతయు బైబిలు నందు ఇమడ్చబడి యున్నందున క్రైస్తవులు దానిని బట్టియే నడుచుకొనవలెను.

బైబిలును చదువు వాడును, అందులో వ్రాయబడిన సంగతులను గైకొనువాడును ధన్యుడు అని ప్రకటన 1:3 చెప్పుచున్నది.

లేఖనములే సర్వ సంపూర్ణములు అని దైవవేదము ఘోషించు చుండగా, అనేకులు దేవుడు నాకు కన్పించాడు, ప్రభువు నాతో మాట్లాడాడు అని చెప్పుచూ యుంటారు. వారు తమ్మును తాము మోసపుచ్చుకొనుటయే గాక, ఇతరులను కూడ మోసగించుచున్నారు. లేఖనముల ద్వారా తప్ప మరొకవిధంగా దేవుడు మనతో ఈనాడు మాట్లాడుట లేదు (హెబ్రీ 1:1, 2). దేవుడు మీకొక విధముగను, నాకొకవిధముగను తన చిత్తమును బయలు పరచినయెడల, ఆయన పక్షపాతియగును. అయితే దేవుడు పక్షపాతి కాడు అని ఆయన గ్రంథమే బోధించుచున్నది (అపొ.కా. 10:34). క్రైస్తవ్యములో మరికొందరు పెద్దల ఆచారములను బట్టి అనేక సంగతులను చేస్తుయుంటారు. అయితే "మీరు మీ పారంపర్యాచారము నిమిత్తమై దేవుని వాక్యమును నిరర్థకము చేయుచున్నారు. మనుష్యులు కల్పించిన పద్ధతులు దైవోపదేశములని బోధించుచు నన్ను వ్యర్థముగా ఆరాధించు చున్నారు" అని యేసు మత్తయి 15:6-9లో చెప్పు చున్నారు.

ఇహపరములందు సర్వాధికారము క్రీస్తుకు ఈయబడియున్నది. గనుక ఆయన సంఘములో రకరకాల శాసనములను ప్రవేవపెట్టుటకు, మార్పులను తెచ్చుటకు అధికారమును ఒక మనుష్యునికిగాని, ఒక ప్రత్యేక సభకు గాని ఆయన ఇయ్యలేదు. అందువలన మీరు అనుసరించుచున్న బోధ, ఆచారములు ఏ అధికారము వలన వచ్చినవి? అని ప్రశ్నించండి. మనుష్యులు ప్రవేశపెట్టిన సిద్ధాంతములు, ఆచారములు, నామములు మీరు కనుగొనిన యెడల తప్పక వాటిని తిరస్కరించండి. బైబిలు నొద్దకు వచ్చి దేవుని వాక్యమేమి చెప్పుచున్నదో దానిని బట్టి నడుచుకొనండి. ఏలయనగా అంత్యదినమందు మానవకల్పిత సిద్ధాంతములు, ఆచారములను బట్టి గాక క్రీస్తు వాక్యమును బట్టి మనకు తీర్పుజరుగును. యేసు ఇట్లు చెప్పుచున్నాడు : "నన్ను నిరాకరించి నా మాటలను అంగీకరింపని వానికి తీర్పు తీర్చువాడొకడు కలదు; నేను చెప్పిన మాటయే అంత్యదినమందు వానికి తీర్పు తీర్చును" (యోహాను 12:48). నీ పేరు జీవగ్రంథములో వ్రాయబడవలెనని కోరుచున్న యెడల బైబిలు గ్రంథమును తప్పక అనుసరించుము (ప్రక 20:15).

# అపవాదిని జయించుట యెట్లు?

(How to overcome Satan)

నేటి మానవులకొక శుభవార్త అందియ్య గోరుచున్నాను. అదేమంటే మీరు సాతానుని జయించగలరు. సాతానుడు మన ఆత్మలకు ఒక గడ్డ శత్రువని గత కొద్దిరోజులలో మనము తెలిసికొనియున్నాము. మనము నిత్యము నరకములో అతనితో గడుపవలెనని వాడు కోరుచున్నాడు. ఆదాము హవ్వల నుండి ఈ యుగాంతము వరకు ఉన్న మానవుల ఆత్మలను నాశనము చేయుటకు అతడొక గొప్ప పోరాటాన్ని కొనసాగించుచున్నాడు. అయితే మనము సాతానుకు లొంగిపోనవుసరము లేదు. నిజానికి వానిని మనము ఓడించగలము. యేసుక్రీస్తు ద్వారా అతని మనము పూర్తిగా ఓడించగలము.

మొదటిగా యేసుప్రభువు సాతానుని చిత్తుగా ఓడించెనని మనము గ్రహించ వలెను. యేసు తన మరణ సమాధి పునరుత్థానముల ద్వారా సాతానుని జయించెను. దానిని ఆయన ఎట్లు సాధించెనో కొన్ని లేఖన భాగములను చూచుట ద్వారా తెలిసికొందము. మత్తయి 12లో యేసు దయ్యము పట్టిన గ్రుడ్డి వాడును మూగవాడునైన ఒకని బాగుచేసెను. అయితే దయ్యములు అధిపతియైన బయల్జెబూలు వలననే ఆయన దయ్యములను వెళ్ళగొట్టుచున్నాడని పరిసయ్యులు ఆయనను విమర్శించిరి. "యేసువారితలంపులనెరిగి వారితో ఇట్లనెను: తనకుతానే విరోధముగా వేరుపడిన ప్రతిరాజ్యము పాడైపోవును. సాతాను సాతానును వెళ్ళగొట్టినయెడల తనకు తానే విరోధముగా వేరుపడును: అట్లయితే వాని రాజ్యమేలాగు నిలుచును? నేను బల్జెయెబూలువలన దయ్యములను వెళ్ళ గొట్టుచున్న యెడల మీ కుమారులు ఎవని వలన వాటిని వెళ్ళగొట్టు చున్నారు?.....దేవుని ఆత్మలవలన నేను దయ్యములను వెళ్ళగొట్టుచున్న యెడల నిశ్చయముగా దేవుని రాజ్యము మీ యొద్దకు వచ్చి యున్నది" (మత్తయి 12:25-29). యేసు బలవంతుడైన అపవాదిని బంధించి, అతనిని పరిమితము చేసి అతని జయించెను. క్రీస్తు సిలువ పునరుత్థానముల ద్వారా ఇది సాధ్యమాయెను.

ఎఫెసీ 4:8లో "ఆయన ఆరోహణ మైనప్పుడు చెరను చెరగా పట్టుకొనిపోయి మనుష్యులకు ఈవులను అనుగ్రహించె నని" చెప్పబడియున్నది. మానవులను

ఏమైతే బంధించి చెరలో ఉంచినట్లు చేసెనో వాటినే యేసు బంధించెనని ఈ వచనము చెప్పుచున్నది. పాపము మానవుని బంధించును, అతని బానిసగా చేయును (యోహాను 8:34). క్రీస్తు రాకముందు మానవుడు మరణము వలన సాతానుచే బంధింపబడి యుండెను. "కాబట్టి మరణ యొక్క బలముగలవానిని అనగా అపవాదిని మరణము ద్వారా నశింపజేయుటకు, జీవిత కాలమంతయు మరణ భయము చేత దాస్యమునకు లోబడినవారిని విడిపించుటకును ఆయన (యేసుక్రీస్తు) రక్తమాంసములలో పాలివాడాయెను" అని హెబ్రీ 2:15లో వ్రాయబడి యున్నది. యేసు మరణమును జయించి సజీవుడై తిరిగిలేచుటలో మరణ బలము గల సాతానుని నిరాయుధునిగా చేసెను. మరణ భయము చేత బంధింపబడిన మానవులకు విడుదల నిచ్చెను. దేవునికి స్తోత్రము కలుగునుగాక, క్రీస్తునందున్న విశ్వాసము వలన మనము కూడ మరణమును జయించగలము. యేసు సిలువ జయోత్సవముతో చెరను చెరగా కొనిపోయెను. అపవాదియు అతని దూతలును నిత్యాగ్నిలో పడవేయబడు నప్పుడు వారు శాశ్వతముగా నాశనమగుదురు. క్రీస్తు అపవాదిని జయించెను గనుక మనము ఆయనలో యున్న యెడల అపవాదిని మనము జయించగలము. మీరు దేవుని సంబంధులైనప్పుడు మీలో ఉన్నవాడు లోకములో ఉన్నవానికంటె గొప్పవాడు గనుక మీరు వానిని జయించి యున్నారు అని 1 యోహాను 4:4లో వ్రాయబడి యున్నది.

రెండవదిగా మనహృదయములను దేవుని వాక్యముతో నింపుకొనియున్న యెడల అపవాదిని జయించగలము. సాతానుడు యేసును శోధించినప్పుడాయన వానిపై దేవుని వాక్యమును ప్రయోగించెను. దేవుని సత్యవాక్యమంటే అపవాదికి ఎంతో భయము. లేఖనములు వానికి విషము వంటివి. దేవుని వాక్యము మనహృదయములో యున్న యెడల అపవాదిని జయించగలము. "యౌవనులు దేనిచేత తమ నడత శుద్ధి పరచుకొందురు? నీ వాక్యమును బట్టి దానిని జాగ్రత్తగా చూచుకొనుట చేతనే గదా?" యని కీర్తన 119:9లో వ్రాయబడి యున్నది. "యౌవనస్థులారా, మీరు బలవంతులు, దేవుని వాక్యము మీయందు నిలుచుచున్నది; మీరు దుష్టుని జయించి యున్నారు గనుక మీకు వ్రాయుచున్నాను" అని భక్తుడైన యోహాను చెప్పెను (1 యోహాను 2:14). అపవాదిని జయించుటకు దేవుని

వాక్యమైన ఆత్మఖడ్గమును మనము వినియోగించవలెను. ఒకడు యుద్ధములో పోరాడుటకు సరియైన ఆయుధము లేకుండ ఎట్లు వెళ్ళలేడో అట్లే అపవాదిని మనము జయించవలెనంటే దేవుని వాక్యము మనయొద్ద, మన హృదయములలో నిలిచియుండవలెను.

మూడవదిగా అపవాది యొక్క తంత్రములను మనము తెలిసికొనియున్న యెడల వానిని మనము జయించగలము. అపవాది యొక్క తత్వాన్ని, అది వినియోగించే ఆయుధములను అది పనిచేసే విధానాన్ని మనము తెలిసికొనిన యెడల వానిని ఇట్టే జయించగలము. అపవాది కుయుక్తిపరుడు, తంత్రగాడు మోసగాడు. అతడు శరీరాశ నేత్రాశ, జీవపుడంబముల ద్వారా మానవులను పాపములో పడద్రోయుటకు ప్రయత్నించును (1యోహాను 2:16). అతడు శోధించును. అబద్ధములాడును (యోహాను 8:44); నరహత్య చేయును (రోమా 5:12). అననీయ సప్పీరాలను నాశనము చేయుటకు అతడు ధనాశను ఉపయోగించెను (అపొ.కా. 5:10). అతడు వేషధారుల ద్వారాను, అబద్ధ ప్రవక్తల ద్వారాను పనిచేయును (2 తిమో 4:1,2). అసూయ, క్రోధము, మత్సరము మొదలగు గుణములను రేకెత్తించి మానవుల నతడు పాపములో పడద్రోయుటకు ప్రయత్నించును. కోపపడుడి గాని పాపము చేయకుడి. అపవాదికి చోటియ్యకుడి యని ఎఫెసీ 4:26, 27లో వ్రాయబడియున్నది. మనజీవితాల్లో అపవాదికి ఏ మాత్రము చోటిచ్చినను వాడు మనలను బంధించి తనకు బానిసగా చేసికొనును.

నాలుగవదిగా మనము దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనవలెను. ఎఫెసీ 6లో పౌలు ఇట్లనుచున్నాడు : "మీరు అపవాది తంత్రములను ఎదిరించుటకు శక్తిమంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి. ఏలయనగా మనము పోరాడునది శరీరులతో కాదు గాని ప్రధానులతోను అధికారులతోను, ప్రస్తుత అంధకార సంబంధులగు లోకనాథులతోను, ఆకాశమండల మందున్న దురాత్మల సమూహములతోను పోరాడుచున్నాము. అందుచేతనే మీరు ఆపద్దినమందు వారిని ఎదిరించుటకును, సమస్తమును నెరవేర్చినవారై నిలువబడుటకు శక్తిమంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి. ఏలాగనగా మీనడుమునకు సత్యమను దట్టి కట్టుకొని నీతియను మైమరువు

(తరువాయి 12వ పేజిలో) ⟶

# సత్యవాణి

# నిర్వహించు గొ

## A GREAT BIBLE LEC

తేదీలు : 2005

ప్రతిరో

మధ్యా

స్థలం : అంబే

ప్రసంగీకులు : Bro. K

Bro. J

Bro. P

Bro. C

Bro. J

Bro. F

మరియు గొప్ప అనుభవజ్ఞులైన దైవసేవకులు దేవుని వర్తమానము నం

పూర్వకముగా ఆహ్వానించుచున్నాము. మీ కుటుంబ సమేతముగా వ

దూర ప్రాంతముల నుండి వచ్చువారికి మూడు దినములకు 10

**SATYA VANI**
P.O. BOX. 80
KAKINADA - 533 001

ైబిల్ లెక్చర్‌షిప్

# ESHIP at KAKINADA

15, 16, 17 తేదీలలో

10 గంటలకు,

ంటలకు, సాయంత్రం : 6:00 గంటలకు

**, పాతబస్టాండు దగ్గర, కాకినాడ - 1.**

od, USA.

aux, USA.

USA.

nd, USA.

tam &

m.

కూటములకు అందరు ఆహ్వానితులే. ఈ కూటములకు మిమ్మును ప్రేమ

లు పొందండి. దేవుని వాక్యములోని గొప్ప సత్యములను తెలిసికొనండి.

స్ట్రేషన్ ఫీజుతో ఉచిత భోజన వసతి సదుపాయం కల్పించబడును.

వందనములతో

బ్రదర్. జాషువాగూటం

ఫోన్: 0884-2363722, 2363697

తొడుగుకొని పాదములకు సమాధాన సువార్త వలననైన సిద్ధమనస్సును జోడు తొడుగుకొని నిలువబడుడి. ఇవన్నియు గాక విశ్వాసమను డాలు పట్టుకొనుడి; దానితో మీరు దుష్టుని అగ్నిబాణము లన్నిటిని ఆర్పుటకు శక్తిమంతులవుదురు. మరియు రక్షణ యను శిరస్త్రాణమును, దేవుని వాక్యమను ఆత్మఖడ్గమును ధరించుకొనుడి. ఆత్మ వలన ప్రతి సమయమునందును ప్రతివిధమైన ప్రార్థనను విజ్ఞాపనను చేయుచు..... ....మెలవకుగా యుండుడి" (ఎఫెసీ 6:11-18).

తరువాత, అపవాదిని ఎదిరించుట ద్వారా వానిని దీనులకు కృప అను గ్రహిచును అని లేఖనము చెప్పుచున్నది. కాబట్టి దేవునికి లోబడి యుండుడి. అపవాదిని ఎదిరించుడి అప్పుడు వాడు మీయొద్దనుండి పారిపోవును" అని యాకోబు 4:6,7లో వ్రాయబడి యున్నది. అందువలన మనము అపవాదికి మన జీవితములో ఏ మాత్రమును తావీయరాదు. సరిగదా వానిని అనుక్షణము ఎదిరించుచునే యుండవలెను. మనము శంకించిన యెడల వానిచే జయింపబడుదుము. "లోకమందున్న మీ సహోదరుల యందు ఈవిధమైన శ్రమలే నెరవేరుచున్నవని యెరిగి విశ్వాసమందు స్థిరులై వానిని ఎదిరించుడి" యని పేతురు కూడ వ్రాసెను (1 పేతురు 5:9). ఈ స్థిరమైన విశ్వాసము ఎట్లు కలుగునో మనము మరచిపోరాదు : "కాగా వినుట వలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును" (రోమా 10:17).

ఆరవదిగా అపవాదిని గూర్చి యెల్లప్పుడు మెలకువగా, అప్రమత్తత మనము ఉండిన యెడల వానిని జయించ గలము. "నిబ్బరమైన బుద్ధిగలవారై మెలకువగా ఉండుడి. మీ విరోధియైన అపవాది గర్జించు సింహము వలె యెవరిని మ్రింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు" అని 1 పేతురు 5:8లో వ్రాయబడి యున్నది. అపవాది మనలను శోధించును, నిజమే. వాని శోధనకు మనము లొంగినయెడల మనలను వాడు మ్రింగివేయును గనుక మనము మెలకు వగా యుండవలెను. మానవుడు శోధించ బడుట పాపము కాదుగాని శోధనకు లొంగిపోవుట పాపము. "సాధారణముగా మనుష్యులకు కలుగు శోధనతప్ప మరిఏదియు మీకు సంభవింపలేదు దేవుడు నమ్మతగినవాడు: మీరు సహింప గలిగినంతకంటె ఎక్కువగా ఆయన మిమ్మును శోధింప బడనియ్యడు

అంతేకాదు సహింప గలుగుటకు ఆయన ోధనతో కూడ తప్పించుకొను ూర్గమును కలుగు జేయును" (1 కొరింథీ 10:13). భక్తులను శోధనలో నుండి తప్పించుటకు దేవుడు సమర్థుడు అని 2 పేతురు 2:9లో వ్రాయబడి యున్నది. శోధనను జయించుటకు తగుశక్తిని ప్రభువు మనకిచ్చును గనుక ోధనలో పడకుండ మెలకువగా యుండి ార్థనలో మనసమయమును ఎక్కువ డుపుటకు మనము ప్రయత్నించవలెను.

అపవాదిని ఎదిరించుటకు, వానిని జయించుటకు క్రైస్తవునికున్న మరియొక ఆయుధము ప్రార్థన. మీరు మెలకువగా యుండి ప్రార్థించుడియని యేసు చెప్పెను. లూకా 22:40). సీమోను పేతురు ొరకు యేసు ప్రార్థించెను. ఆయన ట్లనెను : "సీమోనూ, సీమోనూ, ఇదిగో ాతాను మిమ్మునుపట్టి గోధుమలవలె ల్లించుటకు మిమ్మును కోరుకొనెను గాని నమ్మిక తప్పిపోకుండునట్లు నేను కొరకు వేడుకొంటిని; నీ మనసు తిరిగిన రువాత నీ సహోదరులను స్థిరపరచు ుని చెప్పెను" (లూకా 22:3). ోధనలోకి మమ్మును తేక దుష్టుని నుండి ుమ్మును తప్పించుమని ఆయన తన ిష్యులకు ఒక ప్రార్థనను నేర్పెను మత్తయి 6:13). ప్రార్థనలో మనము గడుపు సమయమందు దేవునితో మనము మాట్లాడుదుము. ప్రార్థన వలన కలిగిన ఉజ్జీవశక్తిని బట్టి మనము అపవాదిని జయించగలము.

అపవాదిని జయించుటకు లేక అపవాదికి విరుగుడుగా మనము యేసుక్రీస్తు రక్తము యొక్క శక్తిని వినియోగించ వచ్చును. రక్షింపబడిన వారు "గొర్రెపిల్ల రక్తమును బట్టియు తామిచ్చిన సాక్ష్యమునుబట్టియు వానిని జయించియున్నారు" అని ప్రకటన 12:11లో వ్రాయబడి యున్నది. మనము క్రీస్తు సువార్తకు బాప్తిస్మము ద్వారా లోబడినప్పుడు దేవుని గొర్రెపిల్లయగు యేసు రక్తము మన పాపములను శుద్ధిచేయును. అపవాది యొక్క బానిసత్వ ములో నుండి విడిపించును. అంతే కాకుండా దినదినము మనము అపవాదిని జయించే శక్తిని యేసు రక్తము మనకు ప్రసాదించును. "ఆయన వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగులో నడచిన యెడల మనము అన్యోన్య సహవాసము గలవారమై యుందుము; అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును" (1యోహాను 1:7).

అపవాదిని జయించినవారికి పర

లోకము, నిత్యజీవకిరీటము వాగ్దానము చేయబడినది. పరలోకములో మనకంటె ముందు ప్రభువునందు నిద్రించిన మన బంధుమిత్రులను కలిసి కొందుము. మన దేవుని సన్నిధానములో నిత్యము ఉంటూ ఆయనను కొనియాడు చుందుము. పరలోకములో పాపము నుండి ఆకలిదప్పికల నుండి, శోధన, వేదన బాధలనుండి, కన్నీళ్ళ నుండి చివరకు మరణము నుండి నిత్యము వేరగుదుము (ప్రకటన 21, 22). అక్కడ దేవునితోను, ఆయన దూతలతోను, యుగ యుగముల నుండి రక్షిపబడిన వారితోను కాలము గడుపుదుము. నిత్య సంతోషానందములు అక్కడ మనవి యగును.

సాతానుని మనము జయించక, అతనిచే మనము జయించబడిన యెడల మనము సాతాను కొరకును అతని దూతల కొరకును సిద్ధపరచబడిన నిత్యాగ్నిలోనికి పోవుదుము. అక్కడ అగ్ని ఆరదు, చీకటి, మహాబాధ, రోదన వేదనతప్ప మరియొకటి యుండదు. దేవుని సన్నిధినుండి నిత్యము వేరు చేయబడిన వారక్కడ యుందురు. జ్ఞానము గల మానవుడెవడు అక్కడకు వెళ్ళగోరడు. అపవాదితో గాక క్రీస్తుతోను రక్షింపబడిన ఆయన సేవకులతోను నీవు నిత్యము జీవించగోరుచున్న యెడల క్రీస్తునందు విశ్వాసముంచుము నీ పాపముల విషయమై మారుమనస్సు బొందుము, పాపక్షమాపణ నిమిత్తము ఈరోజే బాప్తిస్మము పొంది అపవాదిని జయించుము.

– జాషువా గూటం

❧ ❧ ❧ ❧

క్రీస్తు సంఘములు సమర్పించుచున్న 'సత్యవాణి' టి.వి. కార్యక్రమములను
ప్రతి మంగళవారం ఉదయం 6:30 గం॥లకు మా టి.వి. లోను మరియు
ప్రతి శనివారం ఉదయం 6:30 గం॥లకు తేజ ఛానల్ లోను చూడండి.

# సహస్రాబ్దిస్వామ్యం

(Millenniel Reign)

*(గత సంచిక తరువాయి)*

**నీవు రాజ్యములో ప్రవేశించిన ...మ్మట ఏమి చేయాలి?**

నీతిని వెదకుడి : ఈ వ్యాసానికి ...మూలవాక్యమైన మత్తయి 6:33 నందున్న ...మొదటి విషయం – "రాజ్యాన్ని వెదకుట" ...ండవది "నీతిని వెదకుట." ఒకడు ...రాజ్యమైన క్రీస్తు సంఘములోనికి ...వేశించిన తదుపరి నీతిని వెదకాలి. ...దుకనే క్రీస్తు ఇట్లన్నారు : "నీతి కొరకు ...కలిదప్పులు గలవారు ధన్యులు, వారు ...ప్తి పరచబడుదురు" (మత్తయి 5:6). ...తి అంటే దేవుని ఆజ్ఞలు (కీర్తనలు ...19:172).

"నీతి యావత్తు నెరవేర్చుట ఈలాగు ...నకు తగియున్నది" (మత్తయి 3:15). ...తి నెరవేర్చుట అంటే దేవుని సమస్త ...జ్ఞలు పాటించుట (ద్వితీ 6:25). "నేను ...కు ఏయే సంగతులు బోధించితినో ...టినన్నిటిని గైకొనవలెనని వారికి ...ధించుడి" (మత్తయి 28:20). "క్రీస్తు ...యమాన్ని పూర్తిగా నెరవేర్చుడి" (గలతీ ...2). "పరిశుద్ధత కలుగుటకై యిప్పుడు ...మా అవయవములను నీతికి దాసులుగా అప్పగించుడి" (రోమా 6:19). "క్రీస్తు మీలో నున్న యెడల మీ శరీరము పాప విషయమై మృతమైనది. గాని మీ ఆత్మ నీతి విషయమై జీవము కల్గి యున్నది" (రోమా 8:10). ప్రభువు తన స్వరక్త మిచ్చి సంపాదించిన క్రీస్తు రాజ్యములో యుండి సమస్త ఆజ్ఞలు గైకొంటే మనమేమౌతాం?

**రెండవ రాకడలో రాజ్యం ఏమౌతుంది?**

"క్రీస్తు వచ్చునప్పుడు ఆయన వారు బ్రతికింపబడుదురు; తరువాత ఆయన సమస్తమైన ఆధిపత్యమును, సమస్తమైన అధికారమును, బలమును కొట్టివేసి తన తండ్రియైన దేవునికి రాజ్యమును అప్పగించును. అప్పుడు అంతము వచ్చును" (1 కొరింథి 15:23, 24). క్రీస్తు యిప్పుడు ఏలుచున్న రాజ్యాన్ని రెండవ రాకడలో తండ్రి వశము చేస్తారు అని బైబిలు స్పష్టముగా బోధిస్తుంటే, రెండో రాకడలో రాజ్యము స్థాపిస్తాడు అని అబద్ధ బోధకులు ప్రకటిస్తున్నారు.

"మనుష్య లొక్కసారే మృతి నొందవలెనని నియమింపబడెను;

తరువాత తీర్పు జరుగును" (హెబ్రీ 9:27). "ప్రభువు దినము దొంగ వచ్చినట్లు వచ్చును. ఆ దినమున ఆకాశములు మహాధ్వనితో గతించి పోవును. పంచభూతములు మిక్కుటమైన వేండ్రముతో లయమైపోవును. భూమియు దాని మీదనున్న కృత్యములు కాలిపోవును. ఇవన్నియు యిట్లు లయమైపోవునవి గనుక ఆకాశములు రవులుకొని లయమైపోవునట్టియు, పంచభూతములు మహావేండ్రముతో కరిగిపోవునట్టియు దేవుని దినపు రాకడ కొరకు కనిపెట్టుచు, దానిని ఆశతో ఆపేక్షించుచు మీరు పరిశుద్ధమైన ప్రవర్తనతోను భక్తితోను ఎంతో జాగ్రత్త గలవారై యుండవలెను" (2 పేతురు 3:10-12). క్రీస్తు యొక్క రెండవ రాకడలో భూమి లయమైపోతాదని లేఖనాలు ప్రబోధిస్తుంటే, యెరూషలేమును కేంద్రముగా భూమిపై క్రీస్తు వెయ్యేండ్లు పాలిస్తాడని బోధించడం కేవలం అసత్యం. "భూమి నా పాదపీఠము" (యెషయా 66:1; అపో. 7:49). రాజు సింహాసనముపైనే గాని పాదపీఠమైన భూమిపై ఎట్లుఆసీనుడౌతాడు?

ప్రకటన 20:1-6 సంగతి ఏమిటి? ప్రకటన 20:1-6ను ఆధారముగా చేసికొని చేస్తున్న ఈక్రింది అబద్ధ బోధల
ఈ లేఖన భాగములలో కన్పించవు :

1. క్రీస్తు యొక్క రెండవ రాకడ
2. క్రీస్తు భూమి మీదకు వస్తాడు
3. క్రీస్తు యెరూషలేము నుండి పరిపాలిస్తాడు
4. క్రీస్తు భూమిపై వెయ్యేండ్లు ఏలుతాడ
5. భౌతిక పునరుత్థానం

ప్రకటన 20:1-6 బోధిస్తున
సత్యములు : ఈ లోకములో సాతాన
యొక్క ప్రభావము సంపూర్తిగా తొల
పోలేదు; క్రీస్తు యొక్క వాక్యం ఎక్క
ప్రకటించబడుతుందో అక్కడ సాతాన
యొక్క ప్రభావం క్షీణించిపోతాది; క్రీ
విషయమై శ్రమ పొందుట శ్రేయస్కర
ఎందుకంటే క్రీస్తు విజయశాలి గన
క్రైస్తవులు తుదకు విజేయులౌతారు; తీ
జరగనై యుంది; సాతాను నరకము
వేయబడుతాడు.

"వీరు క్రీస్తుతో కూడ రాజ్య
చేయుదురు". విశ్వాసనీయము
జీవించిన క్రైస్తవులు పాలితులు కారు
పాలకులు అని ఈ వాక్యం తేట
బోధిస్తోంది. "రాజ్యము చేయుదు
అంటే పరిపాలన చేస్తారు
పాలింపబడరు - పాలితులు కా

స్తవులు రాజులు; క్రైస్తవుల హృదయము
ను ఏలుచున్న క్రీస్తు రారాజు; క్రీస్తుతో
ూడ క్రైస్తవులు ఆధ్యాత్మిక రాజరిక
ోదాలో రాజ్యం చేస్తున్నారు; వీరే క్రీస్తు
ంఘ సభ్యులు. ప్రకటన 20:1-6ను
ఆధారముగా చేసికొని వెయ్యేండ్లు పాలన రానై ఉన్నది అని బోధించేవారికి ఈ లేఖనభాగం పత్తాసు పలకుటలేదు; మద్దతు నిచ్చుటలేదు. పైగా వారి అసత్యబోధలను బట్టబయలు చేస్తున్నది. "సత్యమునకు విరోధముగా అబద్ధ మాడవద్దు" (యాకోబు 3:14).

(సమాప్తం)

# సిలువ యొక్క శక్తి

(The Power of the Cross)

1945 జూలై 16వ తేదీన అమెరికాలోని మెక్సికో రాష్ట్ర ఎడారి ప్రాంతములో మొట్టమొదటి ఆటమ్ బాంబు ప్రయోగించబడింది. 1945 అగస్టు 16వ తేదిన జపాన్ దేశములోని హిరోషిమాలో ఆటమ్ బాంబు ప్రయోగించబడినది. దాని ప్రభావము వలన ఆదేశములోన మూడవవంతు ప్రజలు మరణించుట, గాయపడుట జరిగింది. మరొక మూడు దినములలో ఆ దేశము లోనే నాగసాకిలో రెండవ ఆటమ్ బాంబు ప్రయోగించబడింది. ఆ ప్రాంత జనాభాలో సగము మంది ప్రజలు మరణించుట, గాయపడుట జరిగింది. ఈ భయంకర సంఘటనల వల్ల ప్రపంచ మంతయు దిగ్భ్రాంతి చెంది ఎంతో కలవరపడింది. మానవుని శక్తికి ప్రపంచ మంతా భయంతో నిండుకున్నది. ప్రస్థుతము హైడ్రోజన్ బాంబు, న్యూక్లియర్ బాంబు - ఇవి ఆటమ్ బాంబు కంటెను కూడ శక్తివంతమైనవి. భూమి పైనున్న సర్వప్రాణికోటిని నాశనము చేయగల శక్తిని మానవుడు యిప్పుడు కలిగి యున్నాడు.

పైన పేర్కొనబడిన శక్తులన్నింటి కంటెను కూడ అత్యధికమైన శక్తి మరొకటి గలదు. అది క్రీస్తు ప్రభువు యొక్క సిలువ. ఈ సిలువ శక్తిని గూర్చి అపొస్తలుడైన పౌలు ఈవిధంగా వ్రాయుచున్నాడు. "సిలువను గూర్చిన వార్త నశించుచున్న వారికి వెర్రితనముగాని, రక్షింపబడుచున్న మనకు దేవుని శక్తి (1 కొరింథీ 1:18).

ఈ మహత్తరమైన సిలువ శక్తిని గూర్చి మనము కొన్ని విషయములు గమనించుదము.

**మొట్టమొదట :** మనము తెలిసికొన వలసినది యేమనగా సిలువ యొక్క శక్తి మన మనస్సులను యేసు వైపునకు కేంద్రికరింప జేయును. ఈ విషయములో యేసు ఈవిధంగా చెప్పుచున్నారు. నేను భూమి మీద నుండి పైకెత్తబడిన యెడల అందరిని నా యొద్దకు ఆకర్షించుకుందు నని చెప్పెను (యోహాను 12:32). మనము దేవుని బిడ్డలముగ మారుట కొరకు క్రీస్తు ప్రభువు నరరూపు దాల్చెను. అపొస్తలుడైన పౌలు క్రీస్తు ప్రభువు మానవ స్వరూపము దాల్చుటను గూర్చి ఈ విధముగ చెప్పుచున్నాడు. "మనుష్యుని పోలికగా పుట్టి దాసుని స్వరూపమును ధరించుకొని, తన్నుతానేరిక్తునిగా చేసి కొనెను. మరియు ఆయన ఆకారమందు మనుష్యునిగా కనబడి, మరణము పొందునంతగా అనగా సిలువ మరణము పొందునంతగా విధేయత చూపినవాడై తన్నుతాను తగ్గించుకొనెను" (ఫిలిప్పీ 2:7-8). క్రీస్తు దేవుని కుమారుడైనప్పటి కిని ఆయన మానవునిగ మారినందున పౌలు యిట్లు చెప్పుచున్నాడు. "మనము పిల్లలమైతే వారసులము, అనగా దేవుని వారసులము, క్రీస్తుతో కూడ మహిమ పొందుటకు ఆయనతో శ్రమపడిన యెడల క్రీస్తు తోడి వారస లము" (రోమా 8:1-7). యోహాను ఈవిధంగా చెప్పుచున్నాడు. "మనము దేవుని పిల్లలమని పిలువ బడునట్లు తండ్రిమన కెట్టి ప్రేమ అను గ్రహించెను చూడుడి; మనము దేవుని పిల్లలమే (1యోహాను 3:1). మనము దేవుని బిడ్డలముగ మారుట కొరకు ఆయన మనుష్య కుమారుడాయెనని గ్రహించ గలము. మనము ధనవంతులుగ మారుటకు ఆయన మనకొరకు దరిద్రు డయ్యెను. మీరు మన ప్రభువైన యేసు క్రీస్తు కృపను ఎరుగుదురు గదా? ఆయన ధనవంతుడై యుండియు, మీరు తన దారిద్ర్యము వలన ధనవంతుల కావలెనని మీ నిమిత్తము దరిద్రు డాయెను (11 కొరింధి 8:9).

**రెండవదిగా :** ఆయన బిడ్డలమైన మనమందరము యెల్లప్పుడును సంతోషించే వారముగ యుండుటకు మన కొరకు వ్యసనాక్రాంతుడైన క్రీస్తు వైపునకు మన మనస్సులను కేంద్రీకరింపజేయగల శక్తి సిలువలో యున్నది. ప్రత్యేకించి క్రైస్తవులమైన మనము యెల్లప్పుడును క్రీస్తునందు ఆనందించే వారముగ యుండవలెనని మనము బోధింపబడు చున్నాము. ఎల్లప్పు డును ప్రభువునందు

చున్నాము. ఎల్లప్పు డును ప్రభువునందు ఆనందించుడి; మరల చెప్పుదును ఆనందించుడి. (ఫిలిప్పీ 4:4; 1థెస్స 5:16; యెషయా 12:3; 53:3). కావున మీరు ఆనందింపడి, రక్షణార్ధమైన బావులలో నుండి నీళ్లు చేదుకుందురు (యెషయా 12:3).

**మూడవదిగ :** ఆయన యందు విశ్వాసముంచిన వారినందరిని ఆయనతో బాటు పరలోకమునకు తీసికొని వెళ్ళుటకు గాను ఈ భూలోకమునకు మానవునిగ వచ్చిన క్రీస్తు వైపునకు మన మనస్సును కేంద్రీకరింప జేయగల శక్తి సిలువలో గలదు. "మీ హృదయము లము కలువరపడని నియ్యకుడి; దేవుని యందు విశ్వాసముంచు చున్నారు, నా యందును విశ్వాస ముంచుడి. నా తండ్రి యింట అనేక నివాసములు గలవు; లేని యెడల మీతో చెప్పుదును. మీకు స్థలము సిద్ధపరచ వెళ్లుచున్నాను. నెను వెళ్లి మీకు స్థలము సిద్ధపరచిన యెడల నేనుండు స్థలములో మీరును ఉండు లాగున మరల వచ్చి నా యొద్ద నుండుటకు మిమ్మును తీసికొనిపోవుదును (యోహాను 14:1-3). ఆయన బిడ్డలమైన మన మందరము మన మనసులను ఆ సిలువ పై నున్న క్రీస్తు వైపునకు కేంద్రీకరింప చేయవలసిన వారమై యున్నాము (హెబ్రీ 12:3).

**నాల్గవదిగ :** విభజించే శక్తి సిలువకు గలదు (లూకా 23:39-43). ఈ వాక్య భాగమును చదవండి. ఈ వాక్య భాగమును మనము గమనించి నట్లయిన ఒక వ్యక్తికి మరొక వ్యక్తికి మధ్య వ్యత్యాసము కనబడుచున్నది. రక్షింపబడిన వారిని, రక్షింపబడని వారిని వేరు చేయగల శక్తి సిలువలో యున్నది. మత్తయి 12:30లో యేసు ఈవిధంగా చెప్పుచున్నారు. "నా పక్షమున నుండని వాడు నాకు విరోధి; నాతో కలసి సమకూర్చని వాడు చెదరగొట్టువాడు". దీనిని బట్టి మనము గ్రహించవలసిన విషయము క్రీస్తు ప్రభువు యొక్క సిలువ శక్తిని మనము ఆశ్రయించి పరలోకములో నిత్యానంద మనుభవించుటకు మనము నిశ్చయించు కొనవలెను, లేదా నిత్యనాశనము అదే నరకమునకు లోనుకావలసిన వారగుదురు.

**ఐదవదిగ :** నిత్యశిక్ష విధించుటకు సిలువలో శక్తి యున్నది; నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షింపబడును. నమ్మని వానికి శిక్ష విధింపబడును (మార్కు 16:16). ఆత్మలకు నిత్యశిక్ష విధించే అధికారము, శక్తి క్రీస్తు ప్రభువుకు గలదు. ఆయనకు పరలోకమందును, భూమి యందును సర్వాధికారము గలదు.

అయితే యేసు వారి యొద్దకు వచ్చి "పరలోకమందును, భూమి మీదను నాకు సర్వాధికారమీయబడి యున్నది"(మత్తయి 28:18). మరియు ఆత్మను చంపనేరక, దేహమునే చంపువానికి భయపడకుడి గాని, ఆత్మను దేహమును కూడ నరకములో నశింపజేయు వానికి మిక్కిలి భయపడుడి (మత్తయి 10:28). ఆయన సిలువపై మరణించి మరణమును జయించి పునరుత్థానుడై నందున ఆయనకు తీర్పు దినమున సజీవులకును, మృతులకును తీర్పు తీర్చుటకు అధికారము గలదు (ప్రకటన 1:19-18; హెబ్రీ 2:14; మత్తయి 25:31-46). దయచేసి చదవండి.

ఆఖరిగా రక్షించుటకు సిలువలో శక్తి గలదు. ప్రస్తుత దుష్ట ప్రపంచము నుండి మనలకు రక్షించుట కొరకు క్రీస్తు ప్రభువు ఈ భూలోకములో మానవునిగ ఆవతరించెను. మన తండ్రియైన దేవుని చిత్తప్రకారము క్రీస్తు మనలను ప్రస్తుతపు దుష్టకాలములో నుండి విమోచింప వలెనని మన పాపముల నిమిత్తము తన్నుతాను అప్పగించుకొనెను (గలతీ 1:4). ఆయన మనలను అంధకార సంబంధమైన అధికారములో నుండి విడుదల చేసి తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్య నివాసులనుగా చేసెను (కొలస్స 1:13).

ప్రభువైన యేసు ఈవిధంగా చెప్పుచున్నారు. "యేసు - నేనే మార్గమును, సత్యమును జీవమును; నా ద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడు (యోహాను 14-6). మన ప్రభువైన యేసు ప్రతి జాతిలోను, తెగలోను దేశములోను, అందరిని రక్షించగల సర్వాధికారి (ప్రకటన 5:9) చదువండి.

ఈ భూమి పై సిలువ యొక్క శక్తి మిక్కిలి గొప్పది. ప్రభువైన యేసు సంకల్పము చేసినట్టి ఈ గొప్ప రక్షణ ప్రణాళికలో నీవు చేర నాశించుచుంటే నీవు రక్షింపబడుట్లు క్రీస్తు ప్రభువునంద విశ్వాసముంచుము. ఆయనకు లోబడుము అప్పుడు నీవు నిత్యజీవములో ప్రవేశిం గలవు. నీవు ఈ గొప్ప తరుణమును పోగొట్టుకొనినచో నిత్యనాశనము అనగ నిత్యనరములోనికి పోవుదువు. రక్షించు కును, నశింపచే యుటకును సిలువ మరణించి మరణ మును జయించి లేచి క్రీస్తుకు సర్వాధి కారము గలదు. ఇ సిలువ యొక్క శక్తి. నీకేది యిష్టమో వే కొనుము. దేవుడు మిమ్మును దీవిం గాక! తరుణమును పోగొట్టు కొనవద్దు

– జెస్సీ సలోమి, కాకినా

# సంక్షిప్త వార్తలు

2005 ఆగష్టు 3వ తేదీ బుధవారం నాడు కాకినాడ సత్యవాణి క్రీస్తుసంఘ ఆవరణలో సువార్తికుల సదస్సు ఘనముగా జరిగెను. సత్యవాక్కు మాసపత్రిక 25 సంవత్సరములు పూర్తి చేసికొని 26వ సంవత్సరములో ప్రవేశించినందున ఆ సదస్సుకు ప్రత్యేకత సంతరించుకొనెను. మరియు జాషువాగూటం గారి జ్యేష్ట కుమారుడు జాన్ రిక్కీగూటం గారు గత పదిసంవత్సరములుగా విదేశాలలో విద్యనభ్యసించి అమెరికాలో మూడు సంవత్సరములు యూనివర్సిటీ విద్యార్థుల మధ్య గొప్ప పరిచర్య చేసి ఇండియాకు తిరిగి వచ్చిన సందర్భమును బట్టి కూడా ఆ సదస్సు ప్రత్యేకమైనది. రిక్కీగారు ఆయనతో బాటు ఏడుగురు అమెరికా సోదరసోదరీలను (ముఖ్యముగా యువకులను) తన వెంట తీసికొని వచ్చిరి. వారిలో ముగ్గురు యువక సోదరీలు కూడ పాటలు పాడుటలో సహకరించిరి. ఆంగ్లములో పాటలుపాడుచు సోదరులకు గొప్ప ప్రోత్సాహము నిచ్చిరి.

జాన్ రిక్కీగారితో సోదరులు బాబ్ జాన్సన్, జాన్ పిప్పిన్, ఏరన్‌లీ, జాషువా హెఫ్నర్ గార్లును, బెత్ మెక్కార్న్, క్రిస్టల్ జేక్సన్ మరియు మిరిండా బ్లేక్ అను సోదరీలు వచ్చి సదస్సులో పాల్గొనిరి. ఓక్లహోమాలో క్రీస్తు సంఘ పెద్దలలో ఒకరైన బాబ్ జాన్సన్ గారు రిక్కీగారు అమెరికాలో చేసిన పరిచర్య గొప్పదని, అనేకుల జీవితాలను అక్కడ రిక్కీగారు మార్చారని, వారిలో కొందరు ఆయనను విడిపెట్టలేక భారతదేశం వరకు ఆయనతో వచ్చారని చెప్పారు. రిక్కీగారు గొప్ప ఆంగ్ల ప్రసంగమును చేయగా సోదరులు ఆర్.సి. హెచ్.సద్గుణరావ్ గారు ఆయనకు తర్జుమా చేసిరి. దేవుని యందు ప్రగాఢమైన నమ్మకం వుంటే ఆయన మన ప్రతి అవుసరతలను తీరుస్తారని రిక్కీగారు హెచ్చరించారు.

సదస్సుకు స్త్రీ పురుషులు, ప్రముఖులు ఆరు వందలకుపైగా హాజరయ్యారు. గొప్ప ఆత్మీయ విందుతోబాటు, అందరు మంచి భౌతిక విందులో కూడ పాల్గొన్నారు. జాషువాగారు వందన సమర్పణ చేయుచు జె.సి. ఛోట్ గార్కి కేన్సరు సోకిన వార్తను తెలియజేసి ఆయన విషయమై అందరు ప్రార్థించుమని కోరారు. అందు నిమిత్తమై సోదరులు పి.షద్రక్ గారు (గన్నవరం) ప్రత్యేకంగా ప్రార్ధన చేసారు. సంతోషదాయక వాతావరణంలో సదస్సు ముగిసెను.

అమెరికా నుండి వచ్చిన సోదర సోదరీలు రెండు వారముల మట్టుకు కాకినాడలో యుండి, ఆయాగ్రామము దర్శించి, వాక్యమును బోధించగా మొత్తము 60 మంది 20 గ్రామములలో బాప్తిస్మము పొందారు. ఒకటి రెండు చోట్ల క్రీస్తు సంఘములు స్థాపించబడెను.

రిక్కిగారితో వచ్చిన బృందము కొత్తకందరాడ, మల్లిసాల, జగ్గంపేట (నెహ్రూకోలనీ బలభద్రపురం, పులిమేరు, దేవవరం (విశాఖ), వేళంగి, రాజమండ్రి, కందరాడ రామచంద్రపురం, ఉప్పాడ, యానాది కొలనీ, రఘాలపేట, కోరుకొండ, లెప్పర్‌కోలనీ (ఆర్.సి.పూర్), చదలాడ మొదలగు గ్రామములలో వాక్యపరిచర్య చేసిరి. భారతదేశంలో జరుగుచున్న సువార్త పనిని గూర్చి చాల సంతోషించిరి. ఆగష్టు 17వ తేదీన వారందరు విశాఖ పట్టణం నుండి విమానంలో బయలు దేరి 19వ తేదీనాటికి అమెరికాలో తమ స్వస్థలమునకు క్షేమముగా చేరుకొనిరి.

ఆగస్టు 23వ తేదీ మంగళవారం తూర్పుగోదావరి జిల్లా వాడపర్రులో నిర్మించబడుచున్న క్రీస్తు సంఘ ఆలయమునకు జాన్ రిక్కీగారు ప్రార్థన పూర్వకముగా పునాది వేసిరి. అక్కడి డి.రంగా రావ్ గారు సువర్త చాటుచున్నారు.

సెప్టెంబరు 15 నుండి 17 వరకు కాకినాడ అంబేద్కర్ భవన్‌లో జరుగబోవుచున్న గొప్ప బైబిలు లెక్చర్‌షిప్ కొరకు మంచి ఏర్పాట్లు చేయబడుచున్నవి. ఆంధ్రప్రదేశ్ అంతటి నుండి అనేకులు లెక్చర్‌షిప్‌కు తరలి వచ్చుటకు ఆయత్తు మవుచున్నారు. ఈ సభలు జయప్రదంగా జరుగున్నట్లు ప్రార్థించమనవి.

RNI Road No. 69973/98
Postal Regd. No. VM/KD/02

To

From:
SATYA VAKKU
P.O. Box 80, Kakinada - 533 001

Edited & Published by Jashuva Gootam Printed by him at Satya Vani Publication, Sambhamurthy St. Kakinada - 533